జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
మంగళవారం 08-7-2025 పేజీలు : 8

జగిత్యాల, జూలై 7: ఈయేడాది పంటల రుణ పరిమితిని ప్రభుత్వం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థాయి టెక్నికల్ కమిటీ (ఎస్ఎల్‌టీసీ) సిఫార్సుల మేరకు ఈ పెంపు ఉంటుంది. ప్రధానంగా రైతులకు ఏటా సాగులో పెట్టుబడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో రుణ పరిమితి పెంపు ద్వారా అన్నదాతకు బ్యాంకుల నుంచి లభించే రుణం పెరగనుంది. వరి, మొక్కజొన్న, పత్తి రైతులకు రూ.2 వేలు అదనంగా రుణం మంజూరు కానుంది. జిల్లాలో ఈయేడాది సుమారు 4.15 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. జిల్లాలో 2,48,550 మంది రైతులు ఉన్నారు. ఇందులో 2.5ఎకరాల్లోపు 1,79,826 మంది రైతులు, 2.5 నుంచి 5 ఎకరాల్లోపు 52,692 మంది రైతులు, 5 ఎకరాల పైన 16,032 మంది రైతులున్నారు. జిల్లాలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో 4,15,169 ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో ప్రధానంగా వరి 3,10,642 ఎకరాలు, మొక్కజొన్న 32 వేల ఎకరాలు, కందులు 1,500 ఎకరాలు, పత్తి 18 వేల ఎకరాలు, చెరుకు 500 ఎకరాలు, పసుపు 8,500 ఎకరాలు, మిరప 500 ఎకరాలు, మామిడి 38,277 ఎకరాలు, వివిధ కూరగాయలు 400 ఎకరాలు, ఆయిల్ ఫామ్ 3,750 ఎకరాల్లో సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించారు.







## రైతులను అరిగోస పెడుతున్న
# రేవంత్ సర్కార్

కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంటలకు సాగునీరు అందించాలి

దేశవ్యాప్త సమ్మెకు మా సంపూర్ణ మద్దతు : మాజీ ఎమ్మెల్యే కోరుకంటి

**గోదావరిఖని , జులై 7 (ప్రజాజ్యోతి)**

పంట పొలాలకు కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీటిని అందించకుండా రేవంత్ సర్కార్ రైతులను హరిగోశ పెడుతుందని మాజీ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ ఆరోపించారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు ఫిలర్లు కుంగాయని సాకుచూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడంలేదన్నారు.కేవలం కేసీఆర్ ను బదనాం చేయాడానికే రైతులకు సాగునీరు అందించడం లేదని మండిపడ్డారు.

మిగతా 3లో...



## ప్రజాపాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ
# ఇండ్లు మంజూరు చేస్తాం

గత పాలకులు ఒక్క ఇల్లు ఇవ్వలేదు...

కాంగ్రెస్‌తోనే పేదల సొంతింటి కల సాకారం...

రైతన్నల మొహంలో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం...

ఇప్పటి వరకు 57 లక్షల రూపాయల నిధులతో ముప్పిరితోట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు...

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

మిగతా 6లో...

# జి.వో నెం.282 ను రద్దు చేయాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జులై 07:** పెద్దపెల్లి జిల్లా కార్మిక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పని గంటల పెంపు జి.వో నెం.282 ను వెనక్కి తీసుకొని రద్దు చేయాలనీ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కార్మిక సంఘాల జేపీసీ నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దుకాణాలు మరియు స్థాపనల చట్టం, 1988 లోని సెక్షన్ 16,17 కి సవరణ చేస్తూ 8 గంఎఎల పని దినాన్ని 10 గంఎఎలకు పెంచుతూ జులై 5న జి.వో. 282 విడుదల చేసి, 10 గం?ల పని దినాన్ని చట్టబద్ధం చేసింది. ఈ జి.వో పెట్టుబడిదారులు, కార్పొరేట్ల సంస్థల ప్రయోజనాలు, లాభాల కోసమే ఉద్దేశించబడింది. ఈ జీ.వో అమలయితే కార్మికులు తీవ్ర శ్రమదోపిడికి గురవుతారనీ అన్నారు.ఈ జీ.వోలో కార్మికుల రోజువారి పని గంటలను 8 గంఎఎల నుండి 10గంఎఎలకు పెంచింది. వారంలో 48 గంఎఎల పని దినం మించరాదని పేర్కొన్నది.అదే సందర్భంలో ఓవర్ టైం ప్రతి మూడు నెలలకు 144 గంటలు మించకుండా ఉండాలని తెలిపింది. ఈ జి.వో పల్ల సులభతర వ్యాపారంకు దోహదపడుతున్నది ప్రభుత్వం చెబుతున్నది.ఇది పెట్టుబడిదారు లకు,కార్పొరేట్లకు వారి లాభాలను పెంచడానికి దోహదపడు తున్నది తప్ప కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకుర్చదనీ అన్నారు.కార్మిక రంగంలో సంస్కరణలు అమలు పేరుతో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇప్పటికే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్సు అమలు చేసేందుకు ఉవ్విళ్ళూరితున్న సందర్భంలో ఆ లేబర్ కోడ్లో ప్రతిపాధించిన 10 గంఎఎల పని దినాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం జి.వో.282 రూపంలో ముందుకుతీ సుకరావడం దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు..జులై 9 దేశ వ్యాపిత సమ్మెకు సన్నద్ధం అవుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులను మరింత రెచ్చగొట్టే విధంగా తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీ.వో నెం.282 తీసుకువచ్చి 8 గంటల పని 10 గంటలకు పెంచడం సరైంది కాదని వెంటనే జీ.వో నెం.282 ను వెనక్కి తీసుకుని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..లేని పక్షంలో కార్మిక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు భూమాల చందర్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఐ ఎఫ్ టి యు నాయకులు ఐ రాజేశం,ప్రసాద్,చింతల శేఖర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గోరింటాకు మహోత్సవం

**చొప్పదండి, జులై 7 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో ఆషాఢమా సమును పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప సేవా సమితి మహిళా సభ్యులు ఘనంగా గోరింటాకు పూజ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఎంతో వైభవంగా గోరింటాకు పండగ ఉత్సవాలను మహిళా సభ్యులు శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయం లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గోరింటాకు పూజ మహోత్సవంలో పాల్గొన్న మహిళా సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. హనుమాన్ భజ మండలి సభ్యులు భజన సంకీర్తనలతో ఆకట్టుకున్నారు. అనంతరం అన్న ప్రసాదం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రవణ్, వైస్ చైర్మన్ బొడిగె వెంకన్న, ఎలిగేటి రామ లక్ష్మణ్, క్యాషియర్ దండె సత్యానంద్, పిట్టల సత్యం,మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మాజీ కౌన్సిలర్లు నలు మాచు జ్యోతి- రామకృష్ణ, దండే జమున, కొత్తూరు స్వతంత్ర భారతి, దండె రమాదేవి, దండే రాజయ్య, చీకట్ల లచ్చయ్య, గోపాల్ రెడ్డి, లక్ష్మణ్, బండారి వీరమల్లు, మహేష్ ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు ప్రారంభం



**కరీంనగర్ క్రైం,జులై 07,ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంగా రాజన్న జోన్ III స్థాయి తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను సోమవారం పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విధుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత సాధించే దిశగా ఈ డ్యూటీ మీట్ ఉపయోగపడు తుందన్నారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందని వివరించారు. రాజన్న జోన్ పరిధిలోని అధికారులు సిబ్బందికి పలు విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతాయని పేర్కొన్నారు,ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ లలో వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం,ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.పోలీస్ డ్యూటీ మీట్‌లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని,ఇక్కడ ఎంపికై రాజన్న జోన్ తరపున జాతీయ పోలీస్ డ్యూటీ మీట్ లలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించి కరీంనగర్ కమిషనరేట్ కు,రాజన్న జోన్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు,ఏసీపీ లు శ్రీనివాస్ జి, విజయ్ కుమార్,వాసాల సతీష్,వేణుగోపాల్, యాదగిరి స్వామి,రంగ నాయక్,పోలీసు అధికారులు,సిబ్బంది,బీడి టీం,డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



**చొప్పదండి, జులై 7(ప్రజా జ్యోతి):** మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ (బాలికలు) లో ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన ప్రతిభా పురస్కా రాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ నరేష్ రెడ్డి, ఎంఈఓ మోహన్ హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం ఎస్సై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చెడు వ్యసనాలను,చెడు స్నేహాలను వదలండి - ఎంచుకున్న లక్ష్యాలకు చేరువకండి అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు.టీనేజ్ వయసులో కలత, కన్ఫ్యూజన్, ఒత్తిడిలు సహజమని పెద్దలు, ఉపాధ్యాయుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఎంఈఓ మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మధురమ్మ ట్రస్ట్ బహుమతులు అందించడం అభినందనీయమన్నారు. మండల టాపర్స్ గా నిలిచిన ముగ్గురికి రు.1500 నగదు ప్రోత్సాహం అందించారు. ర్యాంకు మహేష్, స్కూల్ టాపర్గా నిలిచిన విద్యార్థిని హర్షిని కి రు.10000 నగదు ప్రోత్సాహకం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుధాకర్, ఉపాధ్యా యులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం కార్యవర్గం



**చొప్పదండి, జులై 7 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా సింగిరెడ్డి భూమిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గోపి జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా నోముల రాజిరెడ్డి, కోశాధికారిగా నర్ర ప్రభంజ రెడ్డి తదితరులు ఎన్నికయ్యారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



**సుల్తానాబాద్ జులై 7 (ప్రజా జ్యోతి)** ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా నారాయణపూర్ కనుకుల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో ఎమ్మార్పీఎస్ నిర్మాణం గద్దె నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మండలి ఇన్చార్జి మడిపల్లి దశరథం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అసెంబ్లీలో ఆమోదించి అమలు చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామని తెలిపారు ప్రతి ఒక్క కులానికి ఐక్యతగా ముందుకు పోతుంటే మన మాదిగ కులంలో ఐక్యత లేకుండా పోతుందని మన మాదిగ కులాలలో ఐక్యతను తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్క యువత ముందుకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో న్యాతరీ ప్రభాకర్ గాలి పెల్లి రాజమల్లు కల్లేపెల్లి శంకర్ వీరయ్య లవయ్య సాయి రోహిత్ కనకం శంకర్ స్వామి పృధ్వి తిరుపతి దేవేందర్ అజయ్ రాజమల్లు స్వామి చంద్రమౌళి రమేష్ నాంపల్లి రవి మల్లేష్ మాణిక్ తో పటు పలువురు పాల్గొన్నారు

## తొగురుమామిడి కుంట బ్రిడ్జికి త్వరలో మోక్షం

### “ప్రజా జ్యోతి” వార్తకు స్పందన



**చొప్పదండి, జులై 7(ప్రజాజ్యోతి):** చొప్పదండి- తొగురు మామిడికుంట బ్రిడ్జికి త్వరలోనే మోక్షం కలుగనుందని 1వ వార్డు కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొట్టే అశోక్ చెప్పారు. సోమవారం” ప్రజా జ్యోతి “దినపత్రికలో “శిథిలావస్థకు చేరుకున్న తొగురుమామిడికుంట బ్రిడ్జి”అనే శీర్షికన వార్త ప్రచురితమైన విషయం విధితమే. దీనిపై స్పందిస్తూ చొప్పదండి-తొగురు మామిడికుంట నూతన బ్రిడ్జికి 84 లక్షల రూపాయల నిధులు అవసరమని ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవతో ప్రతిపాదనలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వద్ద ఉన్నాయన్నారు. త్వరలోనే మంత్రిని కలిసి నిధులు విడుదల చేయాలని కోరుతామన్నారు. శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి ఎప్పుడు కూలిపోతుందోనని ఆందోళన చెందుతున్న ప్రజలకు త్వరలోనే ఊరట కలుగుతుందని హామీ ఇచ్చారు. నూతన బ్రిడ్జి నిర్మాణం చేపడతామని తెలిపారు.

## సింగరేణి ఆర్జీవన్ లో డైరెక్టర్ పా పర్యటన

**గోదావరిఖని , జులై 7 (ప్రజాజ్యోతి)**



సింగరేణి డైరెక్టర్ గౌతం పొట్రు ఆర్జీవన్ ఏరియాలో పర్యటించారు.డైరెక్టర్ (పా)గా భాద్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా వచ్చిన ఆయనకు సోమవారం ఆర్జీ1 జియం లలిత్ కుమార్ ఘన స్వాగతం పలికారు.పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా గౌతం పొట్రూ ఆర్జీ1 ఏరియాలోని భూగర్భ గనులు,ఉపరితల గని వివిధ డిపార్ట్మెంట్ లలో ఎంత మంది ఉద్యోగులు పని చేస్తున్నారని,వారి వివరాలు, కుటుంబ సభ్యుల సంక్షేమం తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ యస్ఓటు జియం అంజనేయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఎల్ఓసి మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కొనరావుపేట:జూలై.7(ప్రజాజ్యోతి)**



అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నాగారం గ్రామానికి చెందిన మేకల రాహుల్ కు అత్యవసర చికిత్స కొరకు ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు విన్నవించగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్యులతో మాట్లాడి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బుల ను మంజూరు చేపించారు.ఎల్ఓసి మంజూరు కై కృషిచేసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పల నాగభూషణంకు బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖనిలో సిఐటీయూ ఆధ్వర్యంలో జీఓ ప్రతుల దహనం

**గోదావరిఖని, జులై 7 (ప్రజాజ్యోతి)** పనిగంటలు పెంచుతూ రాష్ట్ర కార్మిక శాఖ విడుదల చేయడం పై సిఐటియు ఆగ్రహం వ్యక్తం చేసింది.నిరసనగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో జీఓ ప్రజలను దహనం చేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ 4లేబర్ కోడ్ లు తీసుకొచ్చిన మోడీ ప్రభుత్వం వాటిని అమలు చేయక ముందే రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.ఒక పక్క మోడీ విధానాలను వ్యతిరేకిస్తూ జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు దేశవ్యాప్త సమ్మెకు దిగుతుంటే ఆ సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఉన్నప్పటికీ ఈ జీఓను విడుదల చేయడం ఏంటని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రస్తుతం ఉన్న 8గంటల పనిదినాన్ని మార్చి 10గంటలకు పెంచడంతో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కార్మికులను,ఉద్యోగులను మోసం చేస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర



ప్రభుత్వం స్పందించి 282 జీఓ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య, నాయకులు కట్ల శివ కుమార్,బొజ్జ సతీష్,శ్రీనివాస్, రాజయ్య, సమీర్,గణేష్, పర్శరాములు, దీప,అంజలి, మంజుల,రమా, పాల్గొన్నారు.

# చెరువులోకి నీరొచ్చేలా ఏర్పాటు..

**కోనరావుపేట:జూలై.7(ప్రజా జ్యోతి)** కనగర్తి గ్రామం లోని బూరుగు చెరువులోకి నీరు వచ్చేలా పైపులు ఏర్పాటు చేశారు. మల్కపేట ప్రాజెక్ట్ నుంచి ఇటీవల నీరు పంపిణీ చేయగా కనగర్తి లోని బూర్గు చెరువుకు నీరు రాకుండా అడ్డుకట్ట వేసి మారుపాక, సుద్దాల గ్రామాల్లోని చెరువులకు నీరు పంపి నింపారు. రబీ సీజన్లో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఇరిగేషన్ అధికారులతో సంప్రదించగా బూర్గు చెరువులోకి నీటిని పంపించేందుకు అంగీకరించి పైపులు ఏర్పాటు చేశారు. ఈరోజు అడ్డుకట్టను తొలగించి పైపులు వేశారు. దీంతో ప్రాజెక్ట్ నీరు విడుదల చేసినా, వర్షాలు బాగా పడిన కూడా నీరు వచ్చి చెరువులో చేరుతుంది. చెరువులోకి నీరు వచ్చేలా చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు వంగపెల్లి దేవరాజు నాయకులు రావులపెల్లి



మహిపాల్ రెడ్డి మారుపాక శంకర్ మోతుకుపెల్లి తిరుపతి తదితరులు ఉన్నారు.

# రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కార్

**కన్నెపల్లి పంప్ హౌజ్ నీటిని ఎత్తిపోసి పంటలకు సాగునీరు అందించాలి**

**దేశవ్యాప్త సమ్మెకు మా సంపూర్ణ మద్దతు : మాజీ ఎమ్మెల్యే కోరుకంటి**

**గోదావరిఖని , జులై 7 (ప్రజాజ్యోతి)** పంట పొలాలకు కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి సాగునీటిని అందించకుండా రేవంత్ సర్కార్ రైతులను హరిగోశ పెడుతుందని మాజీ ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరు కంటి చందర్ ఆరోపించారు.సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వ హాయంలో ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ప్రతి ఎకరాకు సాగునీరు అందించారని గుర్తుచేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో రెండు ఫిల్లర్లు కుంగాయని సాకుచూపి ఇప్పటికీ వరకు ఎలాంటి మరమత్తులు చేయడంలేదన్నారు.కేవలం కేసీఆర్ ను బదనాం చేయడానికే రైతులకు సాగునీరు అందించడం లేదని మండిపడ్డారు.కన్నెపల్లి పంప్ హౌజ్ నుండి పంపింగ్ మెదలుపెట్టి సుందిళ్ల అన్నారం బ్యారేజీలో నీటిని నిల్వ చేయాలని, పంటపోలాలకు సాగునీరు అందించాలని చందర్ డిమాండ్ చేశారు.లేని పక్షంలో మరో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.సింగరేణి ప్రైవేటీకరణకు కుట్రలు చేస్తున్నరని,ఈ నెల 9 న కార్మిక సంఘాల జెఏసి తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మకు సంపూర్ణ మద్దతును





ప్రకటించారు.విలేఖరుల ఈ సమావేశంలో నాయకులు గోపు అయులయ్య యాదవ్,నడిపెల్లి మురళీధర్ రావు,బోడ్డు రవీందర్,ఎన్.మారుతి,నీరటి శ్రీనివాస్,పిల్లి రమేష్,మెతుకు దేవరాజ్,నూతి తిరుపతి,నట్టు శ్రీనివాస్,దొమ్మేటి వాసు,ఇరుగురాళ్ల శ్రావన్,జిట్టవేన ప్రశాంత్,బుర్ర వెంకటేష్,కుడి రామకృష్ణ,ఆవునూరి వెంకటేష్, చింటూ,తిమ్మెతి రామరాజు,కిరణ్ జీ,నిమ్మరాజుల రాజు బచ్చాల రాములు,కర్రీ ఓదేలు,రాయమల్లు పాల్గొన్నారు.

## జూలై 9 వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 07:** రానున్న 3 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో జూలై 7 నుంచి జూలై 9




వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - పీఎం కుసుమ్ పథకం అమలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 07:** సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం కుసుమ్ పథకం అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పిఎం కుసుమ్ పథకం క్రింద రైతులు లేదా రైతు సహకార సంఘాలు వారి భూమిలో 500 కిలో వాట్ల నుంచి 2 మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని విద్యుత్ సంస్థలకు ఉత్పత్తి చేసిన విద్యుత్తు ను అమ్మడం ద్వారా నెల నెలా ఆదాయం పొందవచ్చని తెలిపారు. మన జిల్లాలో 4 రైతు సహకార సంఘాల ద్వారా పీఎం కుసమ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఒప్పందాలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. 9 నెలల కాలంలో 4 చోట్ల 1 మెగా వాట్ చెప్పిన సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయాలని, ఇక్కడ ఉత్పత్తి చేసే విద్యుత్తు ఎన్.పి.డి.సి.ఎల్ కు విక్రయించడం జరుగుతుందని అన్నారు. టీజీ రెడ్కో నోడల్ ఏజెన్సీ సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. మార్కెట్ లో తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేసేందుకు గల అవకాశాలను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. నాణ్యత అంశంలో రాజీ పడకుండా చూడాలని, టాప్ 10 కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసే కార్యాచరణ తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసక్తి గల కంపెనీల నుంచి టెండర్లు ఆహ్వానించి, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం, నిర్వహణ కు ఒప్పందం చేసుకోవాలని, ఈ ప్రక్రియ కు పకడ్బందీ మార్గదర్శకాల తయారు చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం భూమి లెవెలింగ్ పనులు ప్యాక్స్ పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం కోసం నాబార్డు ద్వారా రుణాలు అందిస్తామని అన్నారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఇంటి పై సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకే కాలనీలో వందల మంది లబ్ధిదారులు ఇంటి పై ప్యానెల్స్ ఏర్పాటు ముందు వస్తే కలెక్టరేట్ నుంచి అదనంగా 10 వేల రూపాయల సబ్సిడీ అందిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. జూలై నెలాఖరు వరకు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం క్రింద ఆసక్తి గల లబ్దిదారుల ఎంపిక పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితునికి పూర్వ విద్యార్థుల చేయూత



**కోనరావుపేట: జూలై.7(ప్రజా జ్యోతి)** ఆపదలో అండగా చిన్ననాటి స్నేహితుల స్నేహం ఉంటే సంతోషంలో కాదని కష్టసుఖాల్లో మేము సైతం మా స్నేహితునికి అండగా ఉంటామని నిరూపించారు మండల%శీ% లోని నిమ్మ పెల్లి ప్రభుత్వ పాఠశాలలో 2001 -02 పదవ తరగతి లో చదివిన పూర్వ విద్యార్థులు తోటి స్నేహితుడైన నిమ్మపెల్లి గ్రామానికి చెందిన గౌరు రమేష్ కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కోమాలోకి వెళ్ళగా అతడు చికిత్స నిమిత్తం కొరకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లాలని ప్రయాణం చేస్తున్న సమయంలో రమేష్ నిజామాబాద్ జిల్లా లో ఒక్కసారిగా కుప్పకూలడంతో అతని వెంట ఉన్న వారు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు నిరుపేదలైన రమేష్ కుటుంబ సభ్యులు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో భార్య ఇద్దరు కుమార్తెల ను పోషించడానికి అప్పుచేసి గల్ఫ్ వెళదామని ప్రయాణమైన సమయంలో ఇలా జరగడంతో కుటుంబ సభ్యులకు దిక్కుతోచని స్థితిలో ఉన్నందున ఎవరైనా దాతలు సహకరించాలని కుటుంబ సభ్యులు కోరారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై జేడ్పీ సిఇఒ ఆదేశాలు

**- ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష - స్థానిక ఎన్నికల ప్రచారలకు బలం చేకూరైనా..?**



**రామగిరి, జూలై 6 (ప్రజాజ్యోతి) :** పెద్దపల్లి జిల్లా రామగిరిలో సోమవారం జరిగిన అధికార సమీక్ష సమావేశం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అంశంపై జడ్పి సిఇఒ నరేందర్ అధికారులకు ఇచ్చిన ఆదేశాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల పై వస్తున్న ప్రచారాల నేపథ్యంలో ఈ రకమైన సమావేశాలు యధావిధిగా, లేక ఇంకేమైనా అంతర్గత ప్రణాళిక ఉందా? అనే సందేహాలు తెరపైకి వచ్చాయి. సాధారణంగా ఎన్నికల ప్రకటనకు ముందు నెలల పాటు నిశ్శబ్ద వాతావరణం కొనసాగడం పరిపాటి. కానీ, ఈసారి మాత్రం అధికార యంత్రాంగం హుటాహుటిన ఏర్పాట్లు చేస్తూ, సమీక్షలు జరుపుతూ ముందుగానే కార్యాచరణకు దిగడంలో ప్రత్యేక ఉద్దేశం ఉందా? అని రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా సిఇఒ నరేందర్ “ఎలాంటి లోపం లేకుండా ఎన్నికలు జరగాలి” అన్న సూచనలకి ఈ సమయానికే అంత హడావుడి ఎందుకు? అనే చర్చ కూడా జరుగుతోంది. సాధారణ పరిపాలనలో ఇవి పరిపాటిగా జరిగే సంఘటనలుగా కాకుండా, ఒక పెద్ద కార్యాచరణలో భాగంగా అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రాజకీయ పార్టీలు, నాయకులు మాత్రం ఈ పరిస్థితిని గాఢంగా గమనిస్తున్నారు.

**ఎన్నికలు జరగనున్నాయా? :**

రాష్ట్ర ఎన్నికల సంఘం నుండి ఇప్పటివరకు అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకపోయినా, జిల్లా స్థాయిలో జరిగే ఈ తరహా సమీక్షలు, సూచనలు మాత్రం ఎన్నికలు తలుపు తడుపున ఉన్నాయన్న సంకేతాలను ఇస్తున్నాయి. అధికార యంత్రాంగం ఎన్నికల ప్రక్రియపై దృష్టి పెట్టడం రాష్ట్రంలో అతి త్వరలోనే ఎన్నికల ప్రకటన వెలువడబోతుందన్న అభిప్రాయాన్ని బలపరుస్తోంది.

## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి
# పనులను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూలై 07:** జిల్లాలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలో డిఎంఎఫ్టి, ఇతర నిధుల నుంచి రోడ్లు భవనాలు,శాఖ ద్వారా చేపట్టిన బ్రిడ్జి, రోడ్లు, ఆసుపత్రి, పాఠశాల భవనాలు,ఇతర అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకొని రావాలనికలెక్టర్ ఆదేశించారు. టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన 102 అభివృద్ధి పనులను సమీక్షించిన కలెక్టర్ వీటిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -07 :**



జూలై 15 లోపు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుల నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ, మానిటరింగ్ కమిటీ ఎస్సి ఎస్టీ పిసిఆర్/పిఓఎ యాక్ట్ 1989 పెద్దపెల్లి జిల్లా నందు క్యాటగిరి ఎఫ్ నందు 5 అనధికార సభ్యుల ఎస్సీ ఎస్టీ చెందిన వారు సభ్యత్వం కొరకు, క్యాటగిరి జి నందు ముగ్గురు నాన్ అఫీషియల్ సభ్యులు స్వచ్ఛంద సేవ సంస్థలతో సంబంధాన్ని కలిగి ఉన్న ఎస్సీ ఎస్టీలు కాకుండా ఉన్న జిల్లా పెద్దపెల్లి జిల్లాకు చెందిన వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నామని అన్నారు. ఆసక్తిగల ఎస్సీ ఎస్టీ చెందిన అభ్యర్థులు సేవా కార్యక్రమాలతో కూడిన ఆధారాలు పేపర్ క్లిప్పింగ్ లు, ఫోటోలు స్వచ్ఛంద సేవ సంస్థలకు చేసిన సేవలతో కూడిన ఆధారాలతో జులై 15 సాయంత్రం 5 గంటలకు జిల్లా షెడ్యూల్ కులంలో అభివృద్ధి అధికారి కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోవాలని, ఈ కమిటీ నందు ఎన్నికైన సభ్యులకు ఎలాంటి పారితోషకాలు ఉండవని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# త్రిబుల్ ఐటీ లో సీటు పొందిన విద్యార్థినికి ఆర్థిక చేయుత

**కోనరావుపేట: జూలై.7(ప్రజా జ్యోతి)**



నిజామాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పస్త%శీ% అక్షయ కు బాసర త్రిబుల్ ఐటీ లో సీటు పొందిన విద్యార్థినికి ఆర్థిక పరిస్థితి బాగాలేనందున రేపు బాసరలో జరిగే కౌన్సిలింగ్ కు హాజరు కావడానికి దేవతా వినయ్ కుమార్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కరీంనగర్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు ఆర్థిక సహాయం అందించిన వినయ్ కుమార్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాబుద్దీన్ ఉపాధ్యాయులు తిరుపతి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మంగ అభినందించారు

# యువజన సమితి జిల్లా అధ్యక్షునిగా అరికిల్ల భానుచందర్ నియామకం

**జమ్మికుంట, జూలై07( ప్రజాజ్యోతి):**



తెలంగాణ జనసమితి యూత్ విభాగం జిల్లా అధ్యక్షులుగా జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల భానుచందర్ ని నియమిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ధర్మార్జున్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు తెలిపారు. మొలంగూర్ గ్రామంలో జరిగిన జన సమితి జిల్లా ప్లీనరిలో జిల్లా కమిటీతో పాటు జిల్లా యువజన విభాగాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా భానుచందర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రో. కోదండరాం సారధ్యం లో రాష్ట్రంలో,జిల్లాలో నిరుద్యోగ,యువత సమస్యలపై కొట్లాడటానికి ముందుంటానని,జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.నా నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు,మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల ప్రవంతి,జిల్లా అధ్యక్షులు మోరే గణేష్, ,జిల్లా ఉపాధ్యక్షులు కర్రె సతీష్ యాదవ్ లకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీటీసీ స్థానాలపై డ్రాఫ్ట్ నోటిఫికేషన్

### - అభ్యంతరాల స్వీకరణకు అవకాశం

**రామగిరి, జూలై 7 (ప్రజాజ్యోతి) :**



రామగిరి మండలానికి సంబంధించిన ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల చేయబడింది. ఈ ప్రకటనలో మున్సిపాలిటీలో విలీనం అయిన గ్రామ పంచాయతీలు (వెంకట్రావుపల్లి), ఇతర మండలాల నుండి షిఫ్ట్ అయిన గ్రామ పంచాయతీ (పెద్దంపేట)ల ఎంపీటీసీ స్థానాలు కూడా చేర్చబడ్డాయి. ఈ డ్రాఫ్ట్‌లో పేర్కొన్న ఎంపీటీసీ స్థానాలపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే, ప్రజలు తగిన ఆధారాలతో కూడిన అభ్యంతరాలను జూలై 8 మరియు 9 తేదీలలో (2 రోజులు) సంబంధిత అధికారులకు సమర్పించవచ్చు.అభ్యర్థుల అభ్యంత రాలను పరిశీలించిన అనంతరం తుది ప్రకటన వెలువడనుందని ఎంపీడీవో బి్ర. శైలజరాణి తెలిపారు.

## మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే ఏబిసిడి వర్గీకరణ

### మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



**కాల్వ శ్రీరాంపూర్. (ప్రజా జ్యోతి)**

మంద కృష్ణ మాదిగ ఉద్యమ ఫలితమే ఏబిసిడి వర్గీకరణ జరిగిందని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేశారు అనంతరం కేజీఎన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని పలువురు జర్నలిస్టులను కళాకారులను మాజీ ప్రజాప్రతిని ధులను ఎమ్మార్పీఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు పలువురు మందకృష్ణ చేపట్టిన ఉద్యమాలను కొనియాడారు కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ ఎంపీపీ జూకంటి శిరీష కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సదయ్య సదయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ మాస్ట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దంతానపల్లి స్వామి జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు నాయకులు కళాకారులు పాల్గొన్నారు.

# సెక్సువల్ మసాజ్ పేరుతో ఘరానా మోసం

## ముగ్గురు అరెస్ట్,మరొకరి కోసం గాలింపు



**కరీంనగర్ క్రైం,జులై 07 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్‌లో సెక్సువల్ మసాజ్ యాప్ ద్వారా యువకులను ట్రాప్ చేసి,బెదిరించి డబ్బులు దోచుకుంటున్న ముఠాను కరీంనగర్ రూరల్ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా తాళ్ళపల్లి గ్రామానికి చెందిన పిపావత్ నగేశ్ (21),కరీంనగర్‌లో డిగ్రీ చదువుతూ రాంనగర్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు.ఇటీవలే హైదరాబాద్‌లో స్పా మసాజ్ నేర్చుకున్న నగేశ్,కరీంనగర్ వచ్చి 'గ్రైండర్' అనే డేటింగ్ యాప్‌ను ఉపయోగించి హోమోసెక్సువల్ మసాజ్‌లు చేయడం మొదలుపెట్టాడు.ఎవరైనా ఫోన్ చేసి కోరితే వారి వద్దకు వెళ్లి మసాజ్ చేసి డబ్బులు తీసుకునేవాడు.ఈ నెల 4న గ్రైండర్ యాప్ ద్వారా ఒక వ్యక్తి నగేశ్‌ను సెక్సువల్ మసాజ్ కోసం పిలిచాడు.కరీంనగర్ నుండి పెద్దపల్లి వెళ్లే దారిలో ఉన్న ఎఫ్.ఎం. రేడియో స్టేషన్ వద్దకు రమ్మని చెప్పడంతో, నగేశ్ రాపిడోలో బైక్ బుక్ చేసుకొని అక్కడికి వెళ్లాడు.అక్కడ ఒక వ్యక్తి పరిచయం చేసుకొని ఇద్దరూ కలిసి రోడ్డు పక్కన ఉన్న చెట్ల పొదల్లోకి వెళ్ళారు.మసాజ్‌ల గురించి మాట్లాడుతుండగా అప్పటికే రెండు వైపుల నుండి వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు నగేశ్‌ను దూషిస్తూ, చేతులతో కొట్టారు.అతని వద్ద ఉన్న డబ్బులు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని బెదిరించారు. భయపడిన నగేశ్ తన ఫోన్‌పే ద్వారా వారి నంబర్‌కు రూ.15 వేలు పంపించాడు.అలాగే, జేబులో ఉన్న రూ.2 వేలు చేతికి ఉన్న వాచ్‌ను కూడా ఇచ్చేశాడు.డబ్బులు తీసుకున్న తర్వాత నిందితులు అక్కడి నుండి పారిపోయారు. భయంతో రెండు రోజులు హాస్టల్‌లోనే ఉన్న నగేశ్, శనివారం (జులై 6) పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి, నగేశ్ పంపించిన ఫోన్‌పే నంబర్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పడి నిందితుల కోసం గాలించాయి.జులై 7 మధ్యాహ్నం, సాంకేతికతను ఉపయోగించి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కు చెందిన ఎస్.కె. షాబుద్దీన్ సాదాబ్ ఇంటి వద్దకు వెళ్ళిన పోలీసులు, ఈ నేరంలో పాల్గొన్న ముగ్గురు నిందితులు ముస్తాఫా ఇమ్రాన్,మహ్మద్ అమీర్,సాదాబ్‌లను పట్టుకున్నారు. విచారణలో వారు నేరం చేసినట్లు ఒప్పుకున్నారు. బషీర్ అనే మరో నిందితుడు పారిపోయాడని తెలిపారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి రూ.14 వేల నగదు 3 సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను తదుపరి చర్యల నిమిత్తం కోర్టులో రిమాండ్‌కు తరలించారు.పరారీలో ఉన్న బషీర్‌ను కూడా త్వరలోనే పట్టుకుంటామని రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ

**కొనరావుపేట: జూలై.7 (ప్రజా జ్యోతి)**
మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లె బాబు మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 31 సంవత్సరాలు గడుస్తున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994 జులై 7న మాదిగల హక్కుల కోసం ఉద్భవించిన దండోరా ఉద్యమం ఎస్సీల వర్గీకరణ కొరకు సమాజం అందించిన సంఘీభావం మద్దతుతో విజయాన్ని సాధించడం జరిగిందని అన్నారు అదే సందర్భంలో కులం కోసం ఏర్పడ్డ సంఘమైనప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో మానవీయ కోణంతో ప్రభుత్వాలతో విరోచితమైన పోరాటాన్ని కొనసాగించిందని ఆరోగ్యశ్రీ వృద్ధులు వికలాంగులు వితంతువుల పెన్షన్ల పెంపుతో పాటు ఆరు కిలోల బియ్యం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టును యధావిధిగా కాపాడడం కోసం మహిళలపై రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటుకై సమాజం పట్ల బాధ్యతతో




అనేకమైనటువంటి మానవీయ కోణంతో ఉద్యమాలు చేసిన ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి దక్కిందని సూచించారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కుమ్మరి రవి మాదిగ ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకరయ్య మాజీ ఎంపీటీసీ చంద్రగిరి గోపాల్ ఖైదల రాజయ్య శ్రీనివాస్ భద్రయ్య రాజయ్య పాల్గొన్నారు.

# జీవో 282ని రద్దు చేయాలని సిఐటియు నిరసన




**జమ్మికుంట,జూలై07( ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 282 జీవోను, వెంటనే రద్దు చేయాలని సిఐటియు జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తాలో జీవో ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ..తెలంగాణ దుకాణాల చట్టం 1988, సెక్షన్ 16 ,17 ల ప్రకారం 8 గంటల పని విధానాన్ని సవరిస్తూ 10 గంటలకు పెంచుతూ జీవో జారీచేయడాన్ని రాష్ట్ర కార్మిక వర్గం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన పేర్కొన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు లాభం చేసే చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక మార్లు కోట్లు తీర్పించినప్పటికీ కనీస వేతనాలు అమలు చేయకుండా పర్మినెంట్ పనిలో పర్మనెంట్ కార్మికుని నియమించకుండా పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సదుపాయాలు కార్మిక వర్గానికి అందించకుండా శ్రమ దోపిడీకి పాల్పడుతూ, కొత్తగా కార్మికులను కట్టు బానిసలు చేసేందుకు వ్యాపారవేత్తలకు పెట్టుబడుదారులకు వత్తాసు పలుకుతూ, ఉన్న చట్టాలను ఉంచకుండా సవరణల పేరుతోటి పెట్టుబడుదారులకు అనుకూలంగా సవరించడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి కనీస పెన్షన్ ప్రతి కార్మికుడికి 60 సంవత్సరాలు నిండిన తర్వాత తొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని, అన్ని రంగాల కార్మికులకు పిఎఫ్ ఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని రానున్న కాలంలో పెద్ద ఎత్తున కార్మిక సంఘాలన్నీ కలుపుకొని ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కన్నం సదానందం, పుల్లూరి రాములు, గడ్డం శోభన్, బండ సురేష్, ఎర్రం రాజు నవీన్, నాగరాజు ,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు
# కర్ర సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 7**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మీర్జంపేట్ ఎంపిటీసీ గూడెం జనార్దన్ రెడ్డి ముల్కోజ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పూచికత్తు లేకుండా 10 కోట్ల వరకు రుణాలు..
### జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు రామచందర్




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై 7:**
బడుగు బలహీన వర్గాలకు చెందిన ఔత్సాహికులను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు క్రెడిట్ గ్యారెంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజ్ పథకం ద్వారా లక్ష రూపాయల నుండి ఐదు కోట్ల వరకు ఎటువంటి పూచికత్తు లేకుండా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మీ పథకాన్ని తీసుకువచ్చినట్లు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ తెలిపారు. సోమవారం పెద్దపెల్లి పట్టణంలోని రంగంపల్లి లో గల ఎం కె ఆర్ బ్యాంకెట్ హాల్లో నిర్వహించిన సిజిటిఎంఎస్ఈ అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఈ పథకంను సద్వినియోగం చేసుకొని బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. లాభసాటి యూనిట్ ను నెలకొల్పుకొని పదిమందికి ఉపాధి కల్పించేందుకు ఉపయోగపడే ఈ పథకంను ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ సి నేషనల్ ఎజీఎం మూర్తి, ఎం ఎస్ ఎం ఇ డిప్యూటీ డైరెక్టర్ దశరథ్, ఇండస్ట్రియల్ ఏ డి కీర్తి కాంత్, ఎం ఎస్ ఎం ఈ ఎగ్జిక్యూటివ్ మస్తాన్ ఖాన్, ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్,యాక్సిస్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంకు, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ ,బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్,దపలు బ్యాంకులకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీర్జంపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు
**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 7**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన ఇండ్లకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ఆదేశాలతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ ఎంపీటీసీ ల ఫోరం మండల అధ్యక్షుడు పోచల సదానందం సోమవారం రోజున లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తూ ఇండ్లకు ముగ్గులు పోశారు ఈ గ్రామ కార్యదర్శి సందీప్ కార్యక్రమంలో ఉయ్యాల స్వామి గౌడ్ బొంగుని లింగయ్య బొడ్డుపల్లి మల్లేష్ తిప్పని తిరుపతి పంజా ల చమన్ బూర్క అశోక్ పంజాల తిరుపతి ఉల్లి మల్లేష్ చిర్లంచ శ్రీనివాస్ చల్ల స్వామి గోపు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావం దినోత్సవ వేడుకలు
## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, జూలై07( ప్రజాజ్యోతి ):**
జమ్మికుంట మండలం కోరపల్లి లో సోమవారం కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావం దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం, వేల గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రామంచ భరత్ హాజరై జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య మాట్లాడుతూ మాదిగ జాతికి జరుగుతున్న విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్ల అన్యాయాలపై మందకృష్ణ మాదిగ 31 సంవత్సరాల క్రితం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిని స్థాపించి ప్రకాశం జిల్లా ఈదుమూడి నుండి ప్రారంభమైన ఉద్యమం దేశవ్యాప్తంగా విస్తరించిందని కృష్ణ మాదిగ మాదిగ జాతికే కాకుండా అట్టడుగు వర్గాల ప్రజలే కాకుండా అగ్రవర్ణ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తను ముందుండి పోరాడి వారి హక్కులను సాధిస్తారని గత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి



స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో చిన్న పిల్లలకు గుండె జబ్బులతో బాధపడుతున్న వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం తీసుకురావడం తోపాటు వితంతువులకు వికలాంగులకు పెన్షన్స్ పెంచే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పెన్షన్లు సాధించడంలో కీలక పాత్ర పోషించారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబాల రాజు, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కోరపల్లి గిరవేన ఓదెలు, వెంకటేశ్వర్ల పల్లి ఉపసర్పంచ్ పోల్సాని శ్రీనివాసరావు, రెంటాల మహేందర్ ఇతర నాయకులుపాల్గొన్నారు.

# ఈ కాలంలో
# సురక్షిత నివాసం కీలకం

### -ఇళ్లు,రంగుల పూతలు, మానవ అభిరుచి : కాలానుగుణ మార్పులువ్యాపారి కష్టాలు
### - ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ కుమార్



**జగిత్యాలటౌన్, జూలై07, ప్రజాజ్యోతిః**
మానవ జీవితాల్లో పురాతన భారతీయ సమాజంలో ఇల్లు అన్న మాట ఉనికి, భద్రత, సంస్కృతి విలువల సమాహారంగా భావించబడేది. మట్టితో గూళ్ళు, రాళ్ళు-చెక్కలతో గృహాలు, పైకప్పుగా గడ్డి లేదా పలకలు ఉపయోగించడం సహజం. "రంగు" అనే భావన అప్పట్లో ప్రజలలో స్థిరపడలేదు. గోడలు, తలుపులు, బొమ్మలు అలంకరణ కోణంలో కాకుండా, దేవాలయ శిఖరాలలో శిల్పాలు, గోడచిత్రాలు వంటి శ్రేణులే ముఖ్యమైన అలంకరణంగా ఉండేవి. అప్పుడు మానవునికి "అందం" కంటే "సురక్షిత నివాసం" కీలకం. తలపై వాన పడకుండా కాపాడుకునేందుకు కట్టడాలు వేసే ప్రాధాన్యత ఉండేది. గోడలపై రంగుల పూత అవసరం చివరి ఆలోచన మాత్రమే.పారిశ్రామిక యుగంలో ఇనుప నిర్మాణాలు, ఇటుక, సిమెంట్ గోడలు, సున్నపు రంగులు ప్రవేశించాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ పూత వస్తుంది కాబట్టి "చున్నా" రంగు ఎంతో ప్రాచుర్యం పొందింది. మధ్య తరగతి ప్రజలు తమ ఇళ్లను తెల్లగా చూపించుకునే ప్రయత్నం చేశారు. ఆపై చమురు పూతలు, డిస్టెంపర్ పూతలు ప్రవేశించాయి. "ఇల్లు శుభ్రముగా ఉండాలి" అనే భావన ప్రజలలో బలపడింది. ముఖ్యమైన గదులకు మాత్రమే రంగులు వేయడం, ఉదాహరణకు అతిథి గది కోసం ఆకుపచ్చ లేదా పసుపు రంగులు వాడడం ప్రారంభమైంది. తరువాత ప్రపంచీకరణ ప్రారంభమైన తరుణంలో ముఖ్యంగాపదముడవ శతాబ్దంచివరినుంచి, భారతదేశఇళ్ల నిర్మాణశైలిపూర్తిగామారిపోయింది. ద్వంత స్థాయి ఇళ్లు, స్వతంత్ర గృహాలు, గేటు గల సముదాయ నివాసాలు విస్తరించాయి. లోపలి అలంకరణతో పాటు గోడలపై ఆకృతులు, లేపన అలంకరణలు, త్రిమితీయ గోడరూపాలు, నీరు తట్టుకునే రంగుల పూతలు వాడకం పెరిగింది. రంగుల పూతలు ఒకసారి వేసే స్థితి నుండి రెండుసార్లు, మూడుసార్లు వేసే విధానంగా మారాయి. ప్రతి గదికీ ప్రత్యేక రంగు వాడటం ప్రారంభమైంది. పిల్లల గదులకు కార్టూన్ బొమ్మలు, వంటగదులకు వేడి తట్టుకునే రంగులు, ఇతర గదులకు గోచర భావాన్ని ప్రతిబింబించే వర్ణాల ఎంపికలు పెరిగాయి. "గోడల రంగులు మన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించాలి" అన్న భావన బలంగా స్థిరపడింది.ఈ మార్పుల కారణంగా ప్రముఖ సంస్థలు భారత రంగుల రంగంలో తమ పట్టు పెంచాయి. ఉదాహరణకు: ఆసియన్ పెయింట్స్, బర్జర్, డ్యులక్స్, నిప్పాన్, నేరోలాక్ వంటి సంస్థలు మార్కెట్ను ఆక్రమించాయి. వారి ద్వారావినియోగదారులఅభిరుచిని ఆకర్షించే విధంగా కొత్త విధానాలు ప్రవేశపెట్టబడ్డాయి. మొబైల్ ద్వారా రంగుల పూత ఎలా ఉంటుందో ముందే చూసే అనువర్తనాల ద్వారా వినియోగదారుని ఆకట్టుకున్నారు. అంతర్గత అలంకరణ నిపుణులు వినియోగదారుల అభిరుచులను తీర్చడానికి కొత్త ప్రమాణాలను స్థాపించారు.ఈ ప్రభావం మానవ అభిరుచులలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది. గోడల రంగులు కేవలం అలంకరణ కాదు, అవి ప్రతిష్ఠా సూచికగా మారాయి. కొన్ని గదులకు ప్రశాంతత అవసరం, మరికొన్ని ఉల్లాసాన్ని కలిగించాలి అనే విధంగా భావనలు మారాయి. శబ్ద నిరోధక పూతలు, వాతావరణ నిరోధక పూతలు, సూక్ష్మజీవి నివారణ లేపనాలు ఇప్పుడు ఆరోగ్యభద్రత కోసం ప్రధాన ఎంపికలుగా మారాయి. సీసము వంటి విషపదార్థాలు లేకుండా తయారయ్యే "పచ్చపూతలు" వాడకం పెరిగింది. ఇవి తక్కువ కాలుష్యాన్ని కలిగించడంతో పర్యావరణహితం గలవిగా గుర్తించబడుతున్నాయి.ఈ రంగంలో చిన్న మరియు మధ్య తరహా వ్యాపారులు అనేక ఆర్థిక, మార్కెట్ మరియు మానసిక ఒత్తిడులను ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ సంస్థల పోటీ కారణంగా స్థానిక వ్యాపారులు తక్కువ ధరలలో తమ సేవలు అందించాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారు. వేసవి మరియు వర్షాకాలంలో పనులు తక్కువగా ఉండడం, వినియోగదారుల డిమాండ్లు ఎక్కువగా ఉండటం, నకిలీ వస్తువుల వల్ల నమ్మక నష్టం కలగడం వంటి సమస్యలు వారిని బాధిస్తున్నాయి. అంతేకాకుండా పెద్ద సంస్థలు నేరుగా అంతర్జాల వేదికల ద్వారా విక్రయాలు చేస్తుండటంతో మధ్యవర్తుల అవసరం తగ్గిపోతోంది.ఈ పరిస్థితుల నేపథ్యంలో వ్యాపారులకు

**కొన్ని మార్గాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి:**
పచ్చపూతలపై మరింత దృష్టి పెట్టడంఅంతర్గత అలంకరణ నిపుణులతో కలిసి పనిచేయడంఉష్ణోగ్రతలపై ప్రభావం చూపే తెలివైన పూతలపై దృష్టిఅంతర్జాలంలో ప్రచారం, వినియోగదారుని చేరుకునే అనువర్తనాల సహాయంవినియోగదారుల అభిరుచికి అనుగుణంగా రంగుల మిశ్రమాన్ని ప్రత్యేకంగా తయారు చేయడం

## కోరుట్ల చిన్నారి హత్య కేసులో వీడిన మిస్టరీ

### చిన్నారి ని చిదిమేసింది చిన్నమ్మే...

### కుటుంబంలో గౌరవం దక్కడం లేదని హత్య

**కోరుట్ల జులై 07 ప్రజాజ్యోతి ప్రతినిధిః**జగిత్యాల జిల్లా కోరుట్లలో దారుణ





హత్యకు గురైన చిన్నారిని ఆ పాప చిన్నమ్మ మమతనే గొంతు కోసి హత్య చేసిందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. చిన్నారి కుటుంబానికి దక్కుతున్న గౌరవం తమకు దక్కడం లేదని ఈ ఘాతుకానికి మమత ఒడిగట్టినట్టు తెలిసింది. కుటుంబంలో గౌరవం దక్కడం లేదని మమత పగ పెంచుకుంది. చిన్నారి తల్లిదండ్రులపై కోపంతోనే పాపను పొట్టనపెట్టుకుంది. చిన్నారి దారుణ హత్య తర్వాత అనుమానంతో పాప చిన్నమ్మ మమతను పోలీసులు అదుపులోకి తీసుకుని సుదీర్ఘంగా విచారించారు. హత్య తర్వాత మమత కట్టుకున్న చీరను మార్చుకుని పంజాబీ డ్రెస్ వేసుకున్నట్లు సీసీ పుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. హత్య జరిగిన ఇంటి నుంచి ఓ కవర్ పట్టుకుని బయటకు వస్తున్న దృశ్యాలను పోలీసులు సీసీ కెమెరా ద్వారా గుర్తించారు. హత్యకు ఉపయోగించిన ఆయుధం (కత్తి), హత్య సమయంలో ధరించిన రక్తం మరకలు అంటిన చీరను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎట్టకేలకు తను చేసిన నేరాన్ని మమత ఒప్పుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. హత్య తర్వాత ప్యాసింజర్ ఆటోలో సంఘటన స్థలం నుంచి కిలోమీటర్ వరకు వెళ్లి... జాతీయ రహదారి ఎడమ పక్కన గల జివన్ గార్డెన్ సమీపంలోని ఓ వీధిలో హత్యకు ఉపయోగించిన కత్తి, మరో ఆయుధంతో పాటు, మర్డర్ సమయంలో రక్తపు మరకలు అంటిన చీరను పడేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. సోమవారం నిందితురాలిని ఆ స్థలానికి తీసుకెళ్లి హత్యకు ఉపయోగించిన కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అయితే నిందితురాలు మమతకు ఇద్దరు కూతుళ్లు. తల్లి పోలీసు స్టేషన్?కు వెళ్లడంతో తాత, పెద్దనాన్న (హితీక్ష తండ్రి), బంధువులు ఆ పిల్లలను చేరదీశారు. భార్య హత్య కేసులో ఉన్నట్లు తెలియడంతో మమత భర్త లక్ష్మణ్ సౌదీలోనే ఉండిపోయాడు. దీంతో తండ్రి సౌదీలో, తల్లి పోలీసుల అదుపులో ఉండటంతో ఇద్దరు చిన్నారుల పరిస్థితిపై స్థానికుల్లో సానుభూతి వ్యక్తమైంది

## ఏకగ్రీవంగా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గమ్ ఎన్నిక




సోమవారం రోజున లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320గుడ్ రీజియన్ 5వ జోన్ 2 జగిత్యాల,2025-26 సంవత్సరము కాలానికి నూతన కార్యవర్గము ఎన్నుకున్నారు .అధ్యక్షులు గా వడ్లగట్ల శంకర్ సెక్రటరీ గా గుండేటి గంగాధర్, కోశాధికారిగా సామల శ్రీహరి.వీరి చేత చీఫ్ గెస్ట్ లయన్ మోర భద్రేశం, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్ సింగిరెడ్డి వాసుదేవ రెడ్డి, డిస్ట్రిక్ట్ కాబినెట్ సెక్రటరీ, లయన్ గాలిపెల్లి వెంకట్, డిస్ట్రిక్ట్ కాబినెట్ కోశాధికారి, లయన్ డా. కామని శ్రీనివాస్, రీజియన్ ఛైర్పర్సన్, లయన్ పిన్నా శ్రీనివాస్, జోన్ ఛైర్పర్సన్, లయన్ తాటిపాముల వినోద్ కుమార్,వడ్లగట్ల గోపి,మహిళా సభ్యులు, స్వాతి,భూలక్ష్మి, అనిత,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి హెల్ప్ లైన్ నెంబర్లపై అవగాహన ఉండాలి

### స్టూడెంట్స్ కౌన్సిలర్ డా.తిరుపతి

**కొడిమ్యాల,జులై 07,(ప్రజాజ్యోతి):**
ప్రతి విద్యార్థి హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కలిగి ఉండాలని స్టూడెంట్ కౌన్సిలర్ డా. తిరుపతి సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ కార్యదర్శి ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ కె.వేణు అధ్యక్షతన'సామాజిక రుగ్మతలపై'అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డా.తిరుపతి విద్యార్థులకు ఆధునిక సామాజిక రుగ్మతలైనా మానవ అక్రమ రవాణా,డ్రగ్స్ దుర్వినియోగం,సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా,సైబర్ నేరాలు,మత్తు పదార్థాలు,ఫేక్ సోషల్ మీడియా ప్రకటనల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వాటి బారినపడినప్పుడు 1908,100,1098,112,1930 వంటి పలు హెల్ప్ లైన్



నెంబర్లకు ఫోన్ చేసి రక్షణ పొందాలని సూచించారు.విద్యార్థులు హెల్ప్లైన్నెంబర్లపైతమకుటుంబసభ్యులకు,బంధువులకు,చుట్టుప క్కల వారికి అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,ఆఫీస్ సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో డెలివరీలను ప్రోత్సహించాలి

### జిల్లాస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల టౌన్,జులై 7, (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు సంఖ్య 90 శాతం పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్.స్థానిక ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధ్యక్షతన 50 శాతం కన్నా తక్కువగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రసవాలు చేయించిన ఆరోగ్య కార్యకర్తలు,ఆశ కార్యకర్తలు, సూపర్ వైజర్ లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. గడిచిన ఏప్రిల్ , మే జూన్ మాసాలలో ప్రభుత్వ ఆసుపత్రుల లో డెలివరీల సంఖ్య చాలా తక్కువగా ఉందని పని తీరు మెరుగు పరుచుకోవాలని హెచ్చరించారు.వచ్చే మూడు నెలలలో డెలివరీల సంఖ్య 90% శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో నే చేయించాలని ఆదేశించారు.ఈ .డి. డి. సమీపంలో ఉన్న గర్భిణులను గుర్తించి టీం సహకారం తో ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు అయ్యేటట్లుగా మోటివేషన్ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య




శాఖ అధికారి డాక్టర్ కే. ప్రమోద్ కుమార్, ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ .శ్రీనివాస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ జైపాల్ రెడ్డి , డిపిఓ రవీందర్, ఆరోగ్య విద్య బోధకులు భూమేశ్వర్ , తరాల శంకర్, రాజేశం, శ్రీధర్,వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

### -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

**జగిత్యాల,జులై 7, (ప్రజాజ్యోతి) :**
జగిత్యాల జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ , అదనపు కలెక్టర్ లత ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా స్థాయిలో ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ అనాలసిస్ బ్యూరో ని



ప్రారంభించి ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంట రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందని అందులో బాగంగా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అదే విధంగా హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ పై అవగాహన కలిగించాలని అధికారులకు సూచించారు. జిల్లా లో ఉన్న 43 బ్లాక్ స్పాట్స్ (ప్రమాదాలు అధికముగా జరుగు ప్రదేశాలు) ను పంచాయతీ రాజ్, ఆర్%ఙ%బి ప్రబుత్వ శాఖల సమన్వయంతో ప్రమాదాల నివరణ పై దృష్టి సారించాలని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్డు కండిషన్ లో లేకపోవడం, సైనేజ్ బోర్డులు, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్ లు లేకపోవడం వల్ల అక్కడక్కడ ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. సంబంధిత ఇంజనీరింగ్ శాఖలు అలాంటి ప్రదేశాలను గుర్తించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్టీఓ లు డిఎస్పీలు, మున్సిపల్ అధికారులు, పంచాయతీ అధికారులు ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.